# LOKSATTA PARTY

## Kukatpally Constituency Office

32/27, 3rd Floor, Sardar Patel Nagar, JNTU, Kukatpally, Hyderabad – 500085.

**Telephone**: 040-40150139 **E-mail**: loksatta.kukatpally@gmail.com


## పత్రికా ప్రకటన

**(26-04-2014)**

మీడియా మిత్రులకు,

□ూకట్ పల్లి: ప్రస్తుత ఎన్నికలు ధర్మానికి,ధనానికి,నీతికి అవినీతి కి మధ్య జరుగుతుందని లోక్ సత్తా పార్టీ జాతీయ అధ్యక్షులు,మల్కాజిగి లోక్ సభా అభ్యర్ధి శ్రీ డా.జయ ప్రకాశ్ నారా యణ్ గారు అన్నారు.కూకట్ పల్లి శాశన సభా అభ్యర్ధి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కటారి శ్రీనివాస రావు గారితో కలసి శనివారం ఉదయం రోడ్ షో నిర్వహించారు.ముందుగా కె.పి.హ్చ్.బి లో ని మలేషియన్ టౌన్షిప్ లో ప్రసంగించారు.జేపి గారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఏ నియెజకవర్గంలో జరగని విధంగా అభివృద్ధి జరిగిందని,కానీ కొన్ని రాజకీయ అవాంతరాల వలన కొన్ని పనులు పూర్తి కాలేదని,ఇలాంటి పరిస్టితి మరలా పునావృతం కాకూడదని,అందుకే తను కూకట్ పల్లి కూడా ఒక భాగమైన మల్కాజిగిరి లోక్ సభ నుంచి యంపి గా పోటీ చేస్తున్నానని.అలాగే ఇరు రాష్ట్రాల ప్రయెజనాలను ధ్రుష్ట్యా తను ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు.హైదరాబాద్ అభివృద్ధికి ఏడువేల కోట్ల రూపాయలు కావాలని,నేను కేంద్రం లో ఉంటే అవి సాధించగలనని, అలాగే వచ్చే నిధులను ఎలాంటి రాజకీయ అవినీతి లేకుండా -ర్చు చెయ్యాలంటె తనకు లోక్ సత్తా పార్టీ నుంచి మరిన్ని గొంతుకలు అసెంబ్లిలో కావాలని అందుకోసమే తాను ప్రాతినిధ్యం వహించిన కూకట్ పల్లి నియెజకవర్గానికి తనంత సమర్ధుడైన శ్రీ కటారి శ్రీనివాస రావును ప్రతినిధిగా నియమించానని. కాబట్టి మీరందరు ఇద్దరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసన్, శేషగిరి రావు, సత్య నారాయణ, బాదినేని ప్రసాద్, గంగా భవాని, పద్మజ రాణి, పేరిచర్ల భవాని, రాజేశ్వరి, లావణ్య, రామ్మోహన్ రావు తదితరులు పాల్గోన్నారు.

Chary

For లోక్‌సత్తా పార్టీ.